జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ ఆదివారం 24 మే 2026 సంపుటి : 16 సంచిక : 110 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## మున్సిపల్ లోని అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



- నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలకు అనుమతి ఇస్తే అధికారులపై చర్యలు
- అధికారులు ఎవరినైనా దబ్బులు అడిగితే క్యాంపు కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు
- అవినీతి చేయాలనుకునే అధికారులు వేరే చోటకి బదిలీ చేసుకోవచ్చు

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట

వివరాలు 5లో..




## ఆకాశాన్నంటుతున్న ధరలతో జీవితం ధమాల్

- బతుకు జీవన బండిని ముందుకు లాగడంలో సవాల్
- సంపాదన కన్నా ఖర్చులే అధికం
- నెల తిరిగే సరికి అప్పుల కుప్పలు
- జీవితంలో కనే కలల కన్నా కన్నీళ్లే అధికం

దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజల జీవనాన్ని కష్టాల్లోకి నెట్టేస్తున్నాయి. ఒకవైపు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు అధికమవుతుండగా, మరోవైపు గ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశాన్ని తాకడంతో గృహిణులు ఇబ్బందులు పడుతున్నారు.ఉద్యోగాలు లేక యువత ఆందోళన చెందుతుండగా, రైతులు పెట్టుబడి భారంతో నష్టాల్లో కూరుకుపోతున్నారు. కూలీ పనులు సరిగా దొరకక పేద కుటుంబాలు రోజువారీ ఖర్చులు కూడా నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. విద్య, వైద్యం, విద్యుత్ బిల్లులు, ఇంటి అద్దెలు పెరగడంతో మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, పెరుగుతున్న ధరల ప్రభావం వల్ల ప్రజలకు ఆశించిన ఉపశమనం కలగడం లేదు. "సంపాదన కంటే ఖర్చులే ఎక్కువయ్యాయి" అంటూ సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల తిరిగేసరికి పొదుపు మాట దేవుడెరుగు అప్పులు కుప్పలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బతుకులు కొనబోతే కొరివి అమ్మబోతే అడవిలా తయారయ్యాయని వాపోతున్నారు. ఇలా ధరలు పెరిగితే జీవితంలో నిరాశ తప్ప భవిష్యత్తుపై భరోసా,ఆశ ఉండబోదని ఆవేదన చెందుతున్నారు.







## ఇబ్రోజీవాడి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న విద్యుత్ లైన్లు

- నేలకు అతి దగ్గరగా వేలాడుతున్న తీగలతో ప్రాణభయం
- పొలాల్లో పని చేయాలంటే భయం.. పశువులను మేపాలంటే వణుకు...
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించని విద్యుత్ శాఖ అధికారులు
- ప్రమాదం జరుగక ముందే చర్యలు తీసుకోవాలని రైతుల వేడిక

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాట్రన్ మెంబర్‌గా డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా సన్మానం**

**వైస్ పాట్రన్ సభ్యత్వం పొందిన ఎం.సదాశివ రెడ్డి**



**కామారెడ్డి ప్రతినిధి మే 23. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రతిష్టాత్మక స్వచ్ఛంద సేవా సంస్థ "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ"లో స్థానిక ఆర్.కె. విద్యాసంస్థల సీఈఓ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి పాట్రన్ మెంబర్‌గా (రూ.25,000 సభ్యత్వం) చేరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ డాక్టర్ జైపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించి సభ్యత్వ ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి అభినందించారు. అదేవిధంగా ఎం. సదాశివ రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీలో వైస్ పాట్రన్ సభ్యత్వం (రూ.12,000) స్వీకరించగా, కలెక్టర్ వారికి మెమెంటోను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ సేవలో విశేష పాత్ర పోషిస్తున్న డాక్టర్ జైపాల్ రెడ్డి వంటి వ్యక్తులు రెడ్ క్రాస్ వంటి అంతర్జాతీయ గుర్తింపు కలిగిన సేవా సంస్థలో సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాలోని యువత తమ విలువైన సమయాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించి రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకుని సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యువత, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు సేవలందించే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలోని ప్రముఖులు, యువత, విద్యార్థులు కూడా రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకొని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీఎల్బి గిరి, రెడ్ క్రాస్ నోడల్ అధికారి శశికుమార్, డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి, మర్రి సదాశివ రెడ్డి, దత్తాద్రి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పనులపై ఆకస్మిక తనిఖీ

**ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం సహించబోము**

**కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి**




**కామారెడ్డి రూరల్ 23 మే ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె, పనుల నాణ్యత, పురోగతి, కార్మికుల హాజరు, మస్టర్ రోల్స్, నిర్మాణ సామగ్రి వినియోగం, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన ఎంపీడీవో, పనులు వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన పేద కుటుంబాలకు త్వరితగతిన గృహాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని, అందువల్ల పనుల్లో నిర్లక్ష్యం, నాణ్యత లోపం ఏమాత్రం ఉండకూడదని హెచ్చరించారు.
ఇళ్ల నిర్మాణంలో నాణ్యమైన సామగ్రిని మాత్రమే ఉపయోగించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించబడాలని పేర్కొన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించిన ఎంపీడీవో హెప్సీబా రాణి, కార్మికుల హాజరు నమోదు, పనుల అమలు విధానం, కూలీలకు అందుతున్న సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పనికి వచ్చిన ప్రతి కార్మికుడికి న్యాయమైన వేతనం సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులు గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని, చెరువుల పూడికతీత, రహదారుల అభివృద్ధి, పచ్చదనం పెంపు వంటి పనులు సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన ఎంపీడీవో, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.
గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, సంగీత గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం దేశ ప్రజలకు కవచం..

**రాజ్యాంగం కాపాడటమే రాహుల్ గాంధీ ప్రయత్నం..**

**రాజ్యాంగం తియ్యాలని బీజేపీ కుట్ర పన్నుతుంది**

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**హైద్రాబాద్ :** అంబేద్కర్ రాజ్యాంగం దేశ ప్రజలకు కవచం.. రాజ్యాంగం కాపాడటమే రాహుల్ గాంధీ ప్రయత్న మని,కానీ రాజ్యాంగం తియ్యాలని బీజేపీ కుట్ర పన్నుతుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. శనివారం గందగి భవన్ లో మీడియా సమావేశం లో మాయెలాడుతూరాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడాలని కోరుతున్నారన్నారు.నెహ్రూ క్యాబినెట్ లో రాజ్యాంగం ప్రవేశ పెట్టారు.. ఓటు తోనే దేశంలో అభివృద్ధి మొదలైంది..మనిషికి కావాల్సింది నిత్యావసరలు,అభివృద్ధి అదే గాంధీ కుటుంబం చేసుకుంటూ వస్తుందన్నారు.ఇందిర గాంధీ ప్రభుత్వం బ్యాంకుకు ఏర్పాటు చేసు సెక్యూరిటీ కల్పించారు.. రాజీవ్ గాంధీ ఫౌండేషన్ తోనే టెలిఫోన్,సైబర్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది..దేశలో ఓటు హక్కు ఇవ్వడమే కాదు.. హక్కులను కల్పించింది గాంధీ కుటుంబం..సోనియా గాంధీ సూచనలతో ఆర్థిక సంస్కరణలు ఆనాడు మొదలయ్యాయి..ఎన్నికల తర్వాత కూడా రాజకీయం సంబంధం లేకుండా అభివృద్ధి పథకాలను, సుపరిపాలన ను ముందుకు తీసుకెళ్లారు...దేశ అభివృద్ధికి కారణం కాంగ్రెస్ పార్టీ హే..2019లో ఎన్నికల కమిషన్ ను అడ్డుపెట్టుకొని ఓటు చోరీ చేసి అధికారంలోకి వచ్చరు..ఓటు హక్కును చోరీ చేసి బిజెపి మోసగిస్తుందని రాహుల్ గాంధీ ముందు నుంచే చెబుతున్నారు..ఎంపీ ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే బీజేపీ అధికారంలోకి వస్తుంది..మనుషుల స్వేచ్ఛ,స్వతంత్రం నిర్వీర్యం చేస్తూ మభ్య పెడుతున్నారు బిజెపి అధికారంలోకి రాకముందు 54కోట్ల అప్పు ఉండేది..



ఇప్పుడు1లక్ష40కోట్ల అప్పు ఉంది..రాహుల్ గాంధీ కుటుంబం దేశ ప్రజల కోసమే మంచిగుండాలని కోరుకునే కుటుంబం..గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసే కుటుంబం.. రాహుల్ గాంధీ 10ఏళ్ల క్రితమే ప్రధాని అయ్యే వారు..మన్మోహన్ సింగ్ కి అవకాశం ఇచ్చరూ.. ఆయన సేవలు ఉపాధి హామీలు, ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించారు..గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థను బలపరిచింది గాంధీ కుటుంబం..మోదీ ఓటు చోరీ చెయ్యడమే కాదు.. రాజ్యాంగం ఎత్తివేయాలని చూస్తున్నారు....బీజేపీ లో దేశ ప్రజలకు మేలు చేసేవారు లేరు..నేను మా సంగారెడ్డిలో సీతారామ కళ్యాణం బ్రహ్మాండంగా చేస్తాను.... బీజేపీ వాడు ఒక్కడు తెలంగాణ లో చెయ్యరు..22వేల కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి..? విద్యార్థులు ఉద్యోగాలపై అడగకుండా భజరంగ్ దళ్ హిందూ అని తిరుగుతున్నారు. .ఓట్లుదొంగలిస్తున్నారు.. దేశ ప్రజలు గమనించాలన్నారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేసుకోవాలి.. ఓటు చోరీ పై కోట్లాడే నాయకుడు ఒక్కడే..ఏపీకి ప్రత్యేక హోదా కావాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలి..తెలంగాణ ఇస్తా అని ఇక్కడ ఇచ్చారు... ఏపీలోనూ మూడు ప్రధాన హామీలు నెరవేరుస్తారు..డి లిమిటేషన్ అయిన కూడా కాంగ్రెస్ ఎంపీలను గెలిపించుకోవాలి..300ఎంపీ సీట్లు కాంగ్రెస్ కి ఇస్తే రాజ్యాంగం కాపాడుకుంటారు...డిలిమిటేషన్ అయితే 800సీట్లలో 500సీట్లు కాంగ్రెస్ కి రావాలి...తెలుగు రాష్ట్రాల ప్రజలారా కాంగ్రెస్ కి ఓటు వెయ్యండి..ఉమ్మడి రాష్ట్రాన్ని కాంగ్రెస్ అభివృద్ధి చేసింది.. తెలుగు రాష్ట్రాల ఎంపీ సీట్ల తోనే యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో వచ్చింది..కక్రోచ్ పార్టీ బీజేపీ 11ఏళ్ల పాలనపై కోట్లాడుతుంది..గాంధీ ఫ్యామిలీ చరిత్ర సైతం చూడాలి..దేశంలో రాహుల్ నీ ప్రధాని చెయ్యాలని కోరుతున్నారు.. మోదీకి అహంకారం పెరిగిపోయింది.. పాలన మీద ఆలోచన లేదు..ప్రజలు గుడ్డిగా ఓటు వేస్తారు.. ఓటు వేయకుండా ఓటును స్వతహాగా గుద్దుకుని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని జగ్గా రెడ్డి విమర్శించారు.

## అవుదూడ మేక పాలు తాగడం విచిత్రం

**బ్రహ్మంగారు కాలజ్ఞానం గుర్తు చేస్తున్న ఘటన**



**బాన్సువాడ ఆర్‌సి, మే 23, ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం ఒక విచిత్ర ఘటన స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. గ్రామానికి చెందిన ఓ గొర్ల కాపరి తన మేకలతో పాటు ఒక ఆవు దూడను కూడా పెంచుకుంటున్నాడు. ప్రతిరోజులాగే శనివారం ఉదయం మేకలను మేపడానికి తీసుకెళ్లిన సమయంలో, మేక పిల్లలతో కలిసి ఆ ఆవు దూడ కూడా మేక పాలు తాగడం అక్కడున్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు గ్రామస్తులు ఆసక్తిగా గుమికూడారు.ఈ ఘటనపై గ్రామస్తులు తమదైన రీతిలో స్పందిస్తూ, బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పినట్లుగా కాలం మారుతున్న కొద్దీ విచిత్ర సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని చర్చించుకున్నారు. చిన్ననాటి నుంచి మేకల మధ్య పెరగడం వల్ల దూడకు అలాంటి అలవాటు ఏర్పడి ఉండవచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

## చలో ఇంద్ర పార్క్ వాల్ పోస్టర్ విడుదల



**రామారెడ్డి మే 23 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం కన్నాపూర్ తాండ లో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.చేవెళ్ల ఎస్సీ , ఎస్టీ డిక్లరేషన్ అమలు కై నంగారా భేరి మహాధర్నా విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి వాల్ పోస్టర్లను రామారెడ్డి మండలం కన్నాపూర్ తండా లో విడుదల చేసిన జిల్లా కార్యదర్శి కాట్రోత్ గోవింద నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు రుత్తావాన్, మోహన్ నాయక్, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలపడం జరిగింది. రాష్ట్రంలో అత్యధికంగా బంజారా ప్రజలు కాంగ్రెస్ కు ఓటేసి అధికారంలోకి తేవడానికి ముఖ్య పాత్ర పోషించినారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం,అలాగే బంజారా జాతి సమాజానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం , సేవలాల్ కార్పొరేషన్ చైర్మన్ ను ప్రకటించకపోవడం,ఎస్టి కమిషన్ వేరు చేయాలని వినతులు ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం సమస్యలను గుర్తించి పరిష్కరించాలని చెప్పేసి పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండలం , కన్నాపూర్ తాండ సర్పంచ్ మంగి గోవింద్ నాయక్ , ఉప సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉప సర్పంచ్ సర్మాన్ నాయక్ , కేతవ శ్రీనివాస్ నాయక్ , పరశురాం నాయక్ , సరోజ బాయ్ , మమతా బాయ్ సరోజా బాయ్ , తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక వారోత్సవాల్లో భాగంగా "బ్రాండ్ కిట్ పోస్టర్" విడుదల

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి ప్రతినిధి మే 23. (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "పర్యాటక వారోత్సవాలు" (టూరిజం వీక్) కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా కామారెడ్డి కలెక్టరేట్‌లో "బ్రాండ్ కిట్ పోస్టర్ రిలీజ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నాడు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,తమ ఛాంబర్‌లో పర్యాటక బ్రాండ్ కిట్ పోస్టర్‌ను విడుదల చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్థానిక పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డి ఆర్డిఓ) దామోదర్ రెడ్డి, పిడి మెప్మ శ్రీధర్, అదనపు డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా యువజన ,క్రీడల శాఖ అధికారి (ఎఫ్ఏసి) ఓ జిల్లా పర్యాటక అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బొప్పాపూర్ లో యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ



**రుద్రూర్,మే 23(ప్రజా జ్యోతి) :** కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రుద్రూర్ మండలం బొప్పాపూర్ గ్రామంలో యువతకు శనివారం క్రికెట్ కిట్లను అందజేశారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెరగడానికి క్రీడలు దోహదపడతాయని కటిక రామరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ బృందం ప్రశాంత్ గౌడ్,కటిక రామ్ రాజు,ఆలపాటి హరికృష్ణ,రాజా వరప్రసాద్, దావోజీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాసంపల్లి గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలపై గ్రామ సమస్యల పై సర్పంచ్ అడప శ్యామ్ ప్రత్యేక దృష్టి

- ఉపాధి పనుల వద్దకే వెళ్లి కూలీలతో మాట్లాడిన సర్పంచ్
- ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ
- గ్రామాభివృద్ధి, కార్మికుల సంక్షేమమే లక్ష్యం అని స్పష్టం చేసిన గ్రామ సర్పంచ్ అడప శ్యామ్




**కామారెడ్డి రూరల్ మే 23 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను గ్రామ సర్పంచ్ అడప శ్యామ్ పరిశీలించారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, ఉపాధి కూలీలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీయడం కోసం ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లిన ఆయన, అక్కడ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మండుతున్న ఎండల్లో కూడా ఉపాధి పనులకు హాజరవుతున్న కూలీల పరిస్థితిని తెలుసుకున్న సర్పంచ్, పనుల అమలు తీరు, హాజరు నమోదు, వేతనాల చెల్లింపులు, తాగునీటి సౌకర్యాలు, పనిస్థలంలో కల్పిస్తున్న మౌలిక వసతులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అడప శ్యామ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదల జీవనోపాధికి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు ఉపాధి కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. చెరువుల పూడికతీత, రహదారుల అభివృద్ధి, మొక్కల నాటకం, కాలువల శుభ్రత, పచ్చదనం పెంపు వంటి అనేక పనులు ఉపాధి హామీ ద్వారా జరుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ కట్టుబడి పనిచేస్తోందని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య, పారిశుధ్యం, డ్రైనేజీ, రహదారుల మరమ్మతులు వంటి అంశాలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఉపాధి కూలీలు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ సూచించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మండుతున్న ఎండల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కూలీలు కూడా ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్రవంతి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని తెలిపారు. కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ కూడా పనుల వివరాలను ప్రజాప్రతినిధులకు వివరించారు. ఉపాధి పనుల పరిశీలన సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని, అందరూ కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడప శ్యామ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మరియు ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాసంపల్లి తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల తనిఖీ

- లబ్ధిదారులకు నాణ్యమైన గృహాలు అందేలా చర్యలు తీసుకోవాలి
- కామారెడ్డి ఎంపీఓ త్రివేద్
- గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్
- గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగరాణి
- పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష
- గ్రామ ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా



**కామారెడ్డి రూరల్ మే 23 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కామారెడ్డి ఎంపీఓ త్రివేద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న గృహ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రాంతాలను సందర్శించిన ఎంపీఓ త్రివేద్, పనులు వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన పేద కుటుంబాలకు త్వరితగతిన ఇళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని, అందువల్ల పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం, నాణ్యత లోపం ఉండకూడదని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యమైన సామగ్రిని వినియోగించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. పనులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం జరగాలని, నిర్మాణంలో పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కూడా ఎంపీఓ త్రివేద్ మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగరాణి పనుల వివరాలను అధికారులకు తెలియజేశారు. నిర్మాణ పనులు నాణ్యతతో జరుగుతున్నాయని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎంపీఓ త్రివేద్, గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ పంచాయతీ సెక్రెటరీ నాగరాణి, , గ్రామ పాలకవర్గ సభ్యులు, లబ్ధిదారులు, మహిళలు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో సామాన్యుడు

- ఆకాశాన్నంటుతున్న ధరలతో జీవితం ఢమాల్
- బతుకు జీవన బండిని ముందుకు లాగడంలో సవాల్
- సంపాదన కన్నా ఖర్చులే అధికం
- నెల తిరిగే సరికి అప్పుల కుప్పలు
- జీవితంలో కనే కలల కన్నా కన్నీళ్లే అధికం




**ఏర్గట్ల,ప్రజాజ్యోతి,మే23:** దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజల జీవనాన్ని కష్టాల్లోకి నెట్టేస్తున్నాయి. ఒకవైపు పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు అధికమవుతుండగా, మరోవైపు గ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశాన్ని తాకడంతో గృహిణులు ఇబ్బందులు పడుతున్నారు.ఉద్యోగాలు లేక యువత ఆందోళన చెందుతుండగా, రైతులు పెట్టుబడి భారంతో నష్టాల్లో కూరుకుపోతున్నారు. కూలీ పనులు సరిగా దొరకక పేద కుటుంబాలు రోజువారీ ఖర్చులు కూడా నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. విద్య, వైద్యం, విద్యుత్ బిల్లులు, ఇంటి అద్దెలు పెరగడంతో మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, పెరుగుతున్న ధరల ప్రభావం వల్ల ప్రజలకు ఆశించిన ఉపశమనం కలగడం లేదు. "సంపాదన కంటే ఖర్చులే ఎక్కువయ్యాయి" అంటూ సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల తిరిగేసరికి పొదుపు మాట దేవుడెరుగు అప్పులు కుప్పలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బతుకులు కొనబోతే కొరివి అమ్మబోతే అడవిలా తయారయ్యాయని వాపోతున్నారు. ఇలా ధరలు పెరిగితే జీవితంలో నిరాశ తప్ప భవిష్యత్తుపై భరోసా,ఆశ ఉండబోదని ఆవేదన చెందుతున్నారు.
ప్రస్తుతం ప్రజల ప్రధాన డిమాండ్ ధరల నియంత్రణ, ఉపాధి అవకాశాల పెంపు, సామాన్యులకు భరోసా కలిగించే చర్యలు తీసుకోవడమే. సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న సామాన్యుడికి ప్రభుత్వం తక్షణ ఉపశమనం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డికి౹ాణూఖ వినతి

ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని విజ్ఞప్తి



**నిజామాబాద్ రూలర్( ప్రజా జ్యోతి ) మే 23** ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని ౹ాణూఖ జిల్లా అధ్యక్షులు కర్క గణేష్ నేతృత్వంలో విద్యార్థి నాయకులు కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ కారణంగా పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లితండ్రుల పై భారం పడుతుందన్నారు. ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలుకు పాల్పడుతున్న విద్యాసంస్థలను అరికట్టాలని విన్నవించారు. అందుకు గాను ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసేలా చొరవ చూడాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆ దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మిర్చి పంట దగ్ధం

రూ.2 లక్షల రూపాయల మేర వాటిల్లిన నష్టం

బోరున విలపించిన మహిళా రైతు నిర్మల



**ములుగు మే 23 (ప్రజా జ్యోతి):** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మిర్చి పంట దగ్ధమై రూ.2 లక్షల రూపాయల నష్టం జరిగిన సంఘటన ములుగు మండలం అబ్బాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.గ్రామస్తులు, బాధిత మహిళా రైతు నిర్మల తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన రాస నిర్మల తనకున్న రెండెకరాల్లో మిరప పంట సాగు చేసింది. మిరప కాయలను ఏరి శనివారం ఉదయం 20 బస్తాలలో మిరపకాయలు తొక్కి సాయంత్రం మిగితా మిరప కాయలను మిగతా సంచుల్లో తొక్కి మార్కెట్ కు తీసుకు పోదామని పంట చేనుదగ్గరికి వెళ్ళింది.అక్కడ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో 20 బస్తాల మిరపకాయలు కాలిపోయి బూడిద కావడం జరిగింది.ఆరుగాలం కష్టపడి సాగుచేసి పండించిన మిరప పంట కాలిపోవడంతో రైతు నిర్మల బోరున విలీపించింది. మిరప పంట దగ్ధంతో రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని రైతు నిర్మల ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు నెలల క్రితం తన భర్త మృతి చెందాడు.తన భర్త పోయి పుట్టెడు దుఃఖంలో ఉండగా తాను కష్టపడి పండించిన మిర్చి పంట కాలిపోగానే మహిళా రైతు నిర్మల బోరున విలిపించింది. కాగా..విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మిర్చి పంట దగ్ధమై నష్టపోయిన మహిళా రైతు నిర్మలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్,గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## పాలిసెట్ ఫలితాల్లో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**సిరికొండ ( ప్రజా జ్యోతి ) మే 23** సిరికొండ మండలం కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు పాలిసెట్ -2026 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచారు ప్రిన్సిపల్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ మా కళాశాలకు చెందిన విద్యార్థులు. గాండ్ల అభిజ్ఞ ఎంపీసీ విభాగంలో 7408, ర్యాంకు సాధించగా గోగు కార్తిక ఎం బైపిసి 3925, ఎంపీసీలో 9583, సాధించారని,ప్రిన్సిపల్ రాకేష్ రెడ్డి తెలిపారు అలాగే ప్రిన్సిపాల్ విద్యార్థులను అభినందించారు భవిష్యత్తులో మరింత ఉన్నంత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు

## ఆర్డిఓ రాజేంద్రకుమార్ ఆకస్మికతనికి ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచన

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 23**



ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో గండి తండ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న సెన్సెస్ జనగణ సర్వే కార్యక్రమాన్ని ఆర్డీవో రాజేంద్ర కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా సర్వేకు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఆయన అధికారులు నిర్వహిస్తున్న నమోదు ప్రక్రియను సంతృప్తి వ్యక్తం చేశారు రికార్డ్ చాలా చక్కగా నిర్వహిస్తున్నారని అభినందించారు. అయితే కేవలం రికార్డుల నిర్వహణకి పరిమితం కాకుండా ప్రతి ఇంటికి వెళ్లి సమగ్రంగా సర్వే చేయాలని సూచించారు. ప్రజల యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరిని గుర్తించాలని వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామస్తులు అసలు పరిస్థితి ప్రభుత్వానికి తెలియజేసి విధంగా పారదర్శకంగా నిశ్రుతంగా సర్వే నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బాలయ్య ఎంపీడీవో అనంతరావు సూపర్వైజర్ మోహన్ ఎన్ని మీటర్లు సూపర్వైజర్లు జిపిఓ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

# వార్షిక తనిఖీల్లో భాగంగా లింగంపేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి ప్రతినిధి మే 23. (ప్రజాజ్యోతి)**

**పాత నేరస్తులు, సస్పెక్ట్ ప్రతి కదలికపై గట్టి నిఘా ఉంచాలి.. ముందస్తు నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి.**

**రాబోయే బక్రీద్ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణపై అధికారులకు సూచనలు.**

**ప్రతి పిటిషన్‌ను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి.. కేసుల నమోదు, రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలి.**

**జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**






**కామారెడ్డి ప్రతినిధి మే 23. (ప్రజాజ్యోతి)** వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, లింగంపేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా యెల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు, సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ దీపక్ కుమార్ పూలమొక్కలు అందించి ఎస్పీ కి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి యూనిఫాం టర్నౌట్‌ను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై విధుల నిర్వహణ, క్రమశిక్షణ, ప్రజాసేవలపై పలు అంశాలను సమీక్షించారు. అధికారులకు సూచించిన విషయాలు సిబ్బందికి పూర్తిగా అవగాహన ఉందా లేదా అన్నది స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తదుపరి పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారెక్స్, టెక్నికల్ రూం, స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు విధానం, సీజ్ చేసిన వాహనాల వివరాలు, స్టేషన్ భౌగోళిక మ్యాప్, క్రైమ్ హాట్‌స్పాట్స్ తదితర అంశాలను పరిశీలించారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిపై ఎస్ఐ దీపక్ కుమార్‌ను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో కేసుల నమోదు విధానం, ఆన్లైన్ సిసి టిఎన్ఎస్ వ్యవస్థ పనితీరు, ఫిర్యాదుదారులను స్వీకరించే విధానం తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రిజిస్టర్లను చెక్ చేయడం జరిగింది ప్రతి పిటిషన్‌ను తప్పనిసరిగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని, ప్రజలకు వేగవంతమైన మరియు పారదర్శక సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని చట్టప్రకారం తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం, భద్రత, భరోసా పెంపొందించే విధంగా పనిచేయాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకొని వెంటనే స్పందించాలని సూచించారు. ప్రతి విలేజ్ పోలీస్ ఆఫీసర్ తమకు కేటాయించిన గ్రామాన్ని నిరంతరం సందర్శిస్తూ గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, యువతలో చట్టాలపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించాలని ఆదేశించారు. ప్రధాన రహదారులపై ప్రమాద హాట్‌స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ ద్వారా శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు ముందస్తు నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, కేసుల డిటెక్షన్ వేగవంతం చేయాలని సూచించారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు అక్రమ గోవుల రవాణాను అడ్డుకోవాలని అధికారులకు ఆదేశించారు.

లింగంపేట్ పోలీస్ స్టేషన్‌లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ (గుడ్ వర్క్) కనబరిచిన హోం గార్డ్ లక్ష్మణ్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు అందజేశారు. అనంతరం స్టేషన్ అధికారుల పనితీరును అభినందిస్తూ, నేరాల నియంత్రణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి.యస్.శ్రీనివాస్ రావు, యెల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి,లింగంపేట ఎస్‌హెచ్ఓ దీపక్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సాటాపూర్ పశువుల సంత ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ.

సాయి చైతన్య.

**రెంజల్, మే 23(ప్రజాజ్యోతి ):** బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అవంచనియా సంఘటనలు,అసౌకర్యాలు కలగకుండా, శాంతి భద్రతలు పరిరక్షించేందుకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, సాటాపూర్ పశువుల సంత ను ఆకస్మికంగా సందర్శించి పశువుల క్రయ విక్రయాలను సాటాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది నీ అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా నగర పరిధిలో ఏర్పాటు చేసిన వెటర్నరీ డాక్టర్ల చెకింగ్ పాయింట్‌ను కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెటర్నరీ ఆఫీసర్ లు ఇస్తున్న సర్టిఫికేట్ ల గురించి అడిగితెలుసుకున్నారు. మరియు పశువుల వాహనాలు తనికి చేసి వాహనాలలో తరలిస్తున్న వాటిని కూడా చెక్ చేసారు .

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ పశువుల రవాణా, విక్రయాలు మరియు బలి కోసం తీసుకువస్తున్న జంతువులకు సంబంధించిన ఆరోగ్య ప్రమాణాలు సక్రమంగా పాటిస్తున్నారా అనే అంశాలపై కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు. వెటర్నరీ అధికారులు ప్రతి జంతువుకు వైద్య పరీక్షలు నిర్వహించి , ఆరోగ్య ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

అలాగే అక్రమ రవాణా , అనారోగ్య పశువుల విక్రయాలు , నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కార్యకలాపాలపై కఠిన



చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెకింగ్ పాయింట్ల వద్ద పోలీసులు, వెటర్నరీ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు శాంతియుత వాతావరణంలో పండగ వేడుకలు జరుపుకునేలా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని కమిషనర్ పేర్కొన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో బోధన్ ఏసీపి శ్రీనివాస్ , రెంజల్ ఎస్ఐ చంద్ర మోహన్ , జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రోహిత్ రెడ్డి , మండల వెటర్నరీ డాక్టర్ విట్టల్ డా ప్రమోద్ ఏడ్పల్లి, డా నరేందర్ నవీపేట్ డా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంటాఖుర్దు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు..

**ప్రజా జ్యోతి బోధన్. మే. 23..** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెంటఖుర్ద్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయి. పాఠశాల ప్రాంగణాన్ని కొంతమంది వ్యక్తులు రాత్రి వేళల్లో మద్యం సేవించడానికి ఉపయోగిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అలాగే బీరు సీసాలను పగులగొట్టి పాఠశాల ఆవరణను అపరిశుభ్రంగా మార్చుతున్నారని ఆరోపిస్తున్నారు. విద్యార్థులు చదువుకునే ప్రదేశాన్ని ఇష్టానుసారంగా వాడుకోవడం వల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చే చిన్నారులు పగిలిన గాజు ముక్కల మధ్య నడవాల్సి వస్తోందని చెప్పారు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది సంబంధిత అధికారులను వెంటనే స్పందించి పాఠశాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. రాత్రి సమయంలో పర్యవేక్షణ పెంచడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం,




అవసరమైతే పోలీసు గస్తీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు మరియు పోలీసు శాఖ విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నరు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -క్రిమి సంహారకాల వినియోగం లో జాగ్రత్త వహించాలి



**ముప్కల్ ( ప్రజా జ్యోతి ) మే 23** ప్రాంతీయ చెరుకు మరియు వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో ముప్కాల్ మండల కేంద్రం లోని వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎం సాయి చరణ్, కీటక శాస్త్రవేత్త మాట్లాడుతూ, రైతులు లింగాకార్షక బుట్టలను ఉపయోగించి పురుగుల ఉధృతిని గుర్తించి, సమగ్ర సస్య రక్షణ చర్యలను చేపట్టాలని తెలిపారు. వేపనూనె, అజాడిరక్తిన్ మందులను పంటలపై పురుగుల గుడ్ల సమూహాలాను, తొలి దశ లార్వల నివారణకు ఉపయోగించాలని,పురుగులు ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు ఆఖరి అస్త్రం గా మాత్రమే రసాయన మందులు జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. యూరియా సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని, నానో యూరియా వాడకం పెంచాలని తెలిపారు. జి. సాయి కృష్ణ, మండల వ్యవసాయ అధికారి, రైతులు ప్రభుత్వం సూచించిన, మార్కెట్ లో గిరాకి ఉన్న రకాలను సాగు చేయాలని, పచ్చి రొట్ట పంటలను సాగు చేయాలని, సేంద్రియ వ్యవసాయం గురించి చర్చించారు. అత్తం మహేష్, గ్రామ సర్పంచ్ రైతులనిద్దేశించి మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలను ఉపయోగించి, అందుబాటులో ఉన్న ఆధునిక విధానాలను ఉపయోగిస్తూ అధిక దిగుబడి మరియు నికర ఆదాయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్-జక్కా రాజేశ్వర్, గ్రామ ఉపసర్పంచ్ - జె. సునీత, సొసైటీ డైరెక్టర్ - పరమేశ్వర్, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలి:

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మే 23. (ప్రజాజ్యోతి)** వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ట్యాబ్ ఎంట్రీ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో మొక్కజొన్న, జొన్నల కొనుగోళ్లకు సంబంధించి అవసరమైన నిల్వ స్థలాల లభ్యత, కొనుగోలు కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ధాన్యం త్వరితగతిన తరలింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొక్కజొన్న, జొన్నల కొనుగోలు ప్రక్రియను కూడా నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పూర్తిస్థాయిలో అందేలా చూడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## నేడే మెగా రక్తదాన శిబిరం

- యువత రక్త దానానికి ముందుకు రావాలి
- తల సేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు




కామారెడ్డి ప్రతినిధి మే 23. (ప్రజాజ్యోతి) తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నేడు ఉదయం తొమ్మిది గంటల నుండి సిరిసిల్ల రోడ్ గల ఆదిత్య వైద్యశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతిలు తెలియజేశారు. వేసవి కాలం కావడంతో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసమే ఈ రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నామని ఈ శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు మొదటగా రక్తదానం చేసే 120 మంది రక్తదాతలకు హెల్మెట్లను ఆ తరువాత రక్తదాతలకు ప్రశంసా పత్రాలను కీ చైన్ ను అందజేయడం జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం చంద్రశేఖర్ జమీల్ అహ్మద్,డాక్టర్ వేద ప్రకాష్ పర్వ వెంకటరమణ,డాక్టర్ పుట్ల అనిల్,జలిగామ శ్రీకాంత్,దొంతి సుధాకర్,కస్వ వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

# రాఘవపూర్‌లో దివ్యాంగ మూగ బాలికకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

**60 శాతం దివ్యాంగత్వంతో బాధపడుతున్న అజ్మీర మీనాక్షికి వినికిడి యంత్రం అందజేత**

**అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ**

**పెన్షన్ సౌకర్యం కల్పించేందుకు ముందుకు వచ్చిన**

**ఎమ్మెల్యే సహాయంతో కుటుంబంలో నిండిన ఆనందం**





కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో మానవత్వాన్ని చాటుతూ దివ్యాంగ మూగ బాలికకు అండగా నిలిచారు కామారెడ్డి ఎమ్మెల్యే, శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి. గ్రామానికి చెందిన అజ్మీర మీనాక్షి అనే బాలిక 60 శాతం దివ్యాంగత్వంతో బాధపడుతూ వినికిడి సమస్యల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆమెకు అవసరమైన సహాయాన్ని అందించారు. పేద కుటుంబానికి చెందిన అజ్మీర మీనాక్షి చిన్ననాటి నుంచే వినికిడి సమస్యతో బాధపడుతుండటంతో పాటు మాట్లాడలేని పరిస్థితిలో జీవనం సాగిస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో సరైన వైద్య చికిత్సలు, అవసరమైన పరికరాలు అందించలేక కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి దృష్టికి వెళ్లగా వెంటనే స్పందించి బాలికకు వినికిడి యంత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. అజ్మీర మీనాక్షికి అవసరమైన ప్రతి సహాయం అందేలా కృషి చేస్తామని, భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దివ్యాంగ పిల్లలు సమాజంలో వెనుకబడకుండా ఉండేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.

బాలికకు వినికిడి యంత్రం అందించడంతో కుటుంబ సభ్యుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇప్పటి వరకు తమ కుమార్తె సమస్యతో తీవ్ర ఆందోళనలో ఉన్నామని, ఎమ్మెల్యే సహాయం తమకు కొత్త ఆశను ఇచ్చిందని కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. "మా కూతురి సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారికి జీవితాంతం రుణపడి ఉంటాం" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఎప్పటికప్పుడు పేదల సమస్యలను తెలుసుకొని సహాయం అందిస్తున్నారని కొనియాడారు. గ్రామంలో ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిసినా వెంటనే స్పందించే నాయకత్వం ఎమ్మెల్యే గారిదేనని పేర్కొన్నారు. దివ్యాంగులు, పేద కుటుంబాలకు అండగా నిలవడం ఆయన సేవాభావానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులకు ప్రత్యేక గుర్తింపు, ప్రోత్సాహం అవసరమని తెలిపారు. అజ్మీర మీనాక్షి వంటి పిల్లలకు ప్రభుత్వం అందించే పథకాలు చేరేలా అందరూ కృషి చేయాలని కోరారు. గ్రామ బీజేపీ అధ్యక్షుడు మంద రవి మాట్లాడుతూ బాలికకు దివ్యాంగ పెన్షన్ అందించేందుకు ఇప్పటికే దరఖాస్తు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్థానిక గ్రామ ప్రజలు కూడా ఎమ్మెల్యే సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా పేదల సమస్యలను గుర్తించి సహాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో అవసరమైన వారికి ఇలాంటి సహాయం అందించడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెరుగుతోందన్నారు. దివ్యాంగ బాలికకు వినికిడి యంత్రం అందజేసిన సందర్భంగా గ్రామంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. బాలిక కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు కూడా ఈ సహాయ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీధర్, గ్రామ బీజేపీ అధ్యక్షుడు మంద రవి, గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు మరియు అజ్మీర మీనాక్షి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాసంపల్లి తండా గ్రామంలో ఉపాధి హామీ పనుల తనిఖీ

**పనుల నాణ్యత, కూలీల సమస్యలపై ఆరా తీసిన సర్పంచ్ భూక్య శ్రీనివాస్**

**గ్రామాభివృద్ధి పనులు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచన**



**కామారెడ్డి రూరల్ మే 23 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల పురోగతి, నాణ్యత, కూలీల హాజరు, పనుల అమలు తీరు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లిన సర్పంచ్ భూక్య శ్రీనివాస్ అక్కడ పనిచేస్తున్న కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనిస్థలంలో తాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు సరైన విధంగా అందుతున్నాయా అనే విషయాలను పరిశీలించారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనోపాధికి ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో చెరువుల అభివృద్ధి, కాలువల శుభ్రత, మట్టి పనులు, మొక్కల నాటకం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉపాధి హామీ ద్వారా చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న పనులు నాణ్యతతో ఉండాలని, ప్రభుత్వ నిధులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఖర్చు చేయాలని సర్పంచ్ అధికారులకు సూచించారు. ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహిస్తూ కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ పనుల పురోగతి, కార్మికుల హాజరు వివరాలను సర్పంచ్‌కు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరూ కలిసి గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, నాగరాణి ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి కూలీలు, మహిళలు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ లోని అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలకు అనుమతి ఇస్తే అధికారులపై చర్యలు**

**అధికారులు ఎవరినైనా డబ్బులు అడిగితే క్యాంపు కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు**

**అవినీతి చేయాలనుకునే అధికారులు వేరే చోటకి బదిలీ చేసుకోవచ్చు**

**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**



**కామారెడ్డి ప్రతినిధి మే 23. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మున్సిపల్ కి చెందిన కమిషనర్, పట్టణ ప్రణాళిక, శానిటైజేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ, వాటర్ వర్క్స్ అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ మున్సిపల్ లోని శానిటైజేషన్, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగం అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలకు అనుమతి ఇస్తే అధికారులపై చర్యలు తప్పవని అదే సమయంలో నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికి తప్పక అనుమతి ఇవ్వాలని అన్నారు. అధికారులు ఎవరినైనా డబ్బులు అడిగితే క్యాంపు కార్యాలయంలో పిర్యాదు చేస్తారని నా దృష్టికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. అవినీతి చేయాలనుకునే అధికారులు వేరే చోటకి బదిలీ చేసుకోవచ్చు అని అన్నారు. ప్రజా ప్రతినిధుల ఒత్తిడికి తలొగితే మీ భవిష్యత్తు నాశనం అవుతుంది అని అనవసరంగా భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అని అన్నారు.

# అధికారికంగా ఉత్తర్వులు రాలేదు.

**మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్**



**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 23** వృద్ధాప్య ,వితంతు , దివ్యంగులు ,చేనేత ,బీడీ కార్మికులకు కొత్త పెన్షన్లు మంజూరౌతున్నాయని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతుండడంతో , ఇట్టి పింఛన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్నట్టు ప్రచారం జరగడంతో శనివారం మండలంలోని పలు గ్రామాల బాధితులు సంబంధిత ధ్రువ పత్రాల కోసం మీసేవ సెంటర్లు మరియు జిరాక్స్ సెంటర్ల వద్ద భారీగా బారులు తీరారు. పైగా శనివారం నుండి సోమవారం వరకు 3 రోజులు మాత్రమే దరకాస్తుల స్వీకరణ అని ప్రచారం జరగడంతో కొంత మంది బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయంలో బాధితులకు స్పష్టమైన సమాచారం లేకపోవడంతో స్థానిక ఎంపీడీఓ పూర్ణ చంద్రోదయ కుమార్ ను ప్రజా జ్యోతి ప్రతినిధి ప్రస్తావించగా ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు తమకు. ఎలాంటి అధికారిక ఉత్తర్వులు రాలేదని స్పష్టం చేశారు. పెన్షన్ బాధితులు ఆందోళనకు గురి కావద్దని ,ఏదైనా సమాచారం ఉంటే బహిరంగ ప్రకటన చేస్తామని వివరించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఆయన సూచించారు.. ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేసే యోచనలో ఉందని ,ఈ నేపద్యంలో జిల్లాల, మండలాల వారిగా తమకు నిర్దేశిత ఉత్తర్వులు రాలేదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బాధితుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నందున పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో కార్యదర్శులను ప్రస్తావించగా బాధితులే కార్యాలయాల చుట్టూ తిరగడంతో మీ సేవ ద్వారా ( ఆన్ లైన్ ) దరఖాస్తు చేసుకున్న పత్రాలను అందజేయాలని కోరినట్లు కొంతమంది పంచాయతీ కార్యదర్శులు తెలిపారు అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే దరకాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపడతామని స్పష్టంగా వివరించారు. అప్పటి వరకు కొత్త పెన్షన్ బాధితులు ఎలాంటి ఆందోళన చెందవద్దని వారు కోరారు.

# హైదరాబాద్‌లో గిరిజన మహా ధర్నా

**'చలో ఇందిరా పార్క్'కు ఎల్ హెచ్ పి ఎస్ పిలుపు**



**గాంధారి, మే 23 (ప్రజాజ్యోతి)** గిరిజనుల హక్కుల పరిరక్షణ, సమాజంలో వారి అస్తిత్వాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాద్‌లో భారీ గిరిజన మహా ధర్నా నిర్వహించనున్నట్లు ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు పరశురామ్ తెలిపారు. ఇందిరా పార్క్ వేదికగా ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లంబాడీలు, గిరిజన సంఘాలు, హక్కుల పోరాట యోధులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బాధవత్ పరుశురాం మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో గిరిజనుల హక్కులు, వారి సంస్కృతి, అస్తిత్వం ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా గిరిజన సమాజ హక్కుల సాధన కోసం ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు."మరో నంగారా..! బాగో బంజారా..!!" అనే నినాదాలతో ఇప్పటికే గిరిజన తండాలు, గూడేళ్లలో సభకు సంబంధించిన ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ మహా ధర్నా గిరిజన హక్కుల సాధనలో కీలక మైలురాయిగా నిలుస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# రైతు కల్లాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 23** బిబిపేట్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో శనివారం రోజున రైతులు పడుతున్న గోసను, కల్లాల్లోని ధాన్యాన్ని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సందర్శించడం జరిగింది. రైతులను ఉద్దేశించి గంప గోవర్ధన్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలో ఇప్పటివరకు 25% వడ్లు మాత్రమే కొనుగోలు చేశారని ఇంకా 75% దాన్యం కల్లాల్లోనే మిగిలి ఉన్నాయని ధాన్యం విక్రయ కేంద్రాలు మొదలై నెల రోజులు గడుస్తున్నప్పటికీ ఈరోజు వరకు 20 లారీల ధాన్యం మాత్రమే పోవడం జరిగిందని ఇంకా 4000 బస్తాలు తూకం వేసినవి కల్లాల్లోనే ఉన్నయని లారీలు రాక హమాలీలు తక్కువగా ఉండి ధాన్యం సరిగా పోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. చేశాను ఇట్టి విషయం గురించి గంప గోవర్ధన్ అడిషనల్ కలెక్టర్ తో మాట్లాడి వెంటనే ఎక్కువ లారీలను పంపాలని తూకం వేసిన వడ్లను తొందరగా లోడ్ చేయించి కలాల్లో ఉన్న వడ్లను తూకం వేయించాలని గోవర్ధన్ అడిషనల్ కలెక్టర్ ను మరియు ఆర్డీవో ని కోరడం జరిగింది.రెండు రోజులలో తూకం వేసిన వడ్లు పోనిచో కలెక్టర్ ఆఫీసును ముట్టడి చేస్తామని హెచ్చరించడం జరిగింది. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతులకు ధాన్యం సేకరణలో ఇబ్బంది కలిగించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తుందని అలాగే ప్రభుత్వాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని అప్పుడే రైతుల బాధలు కష్టాలు అర్థం అవుతాయని రైతుల తరఫున ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడిన పంట వర్షాకాలం దగ్గరలో ఉన్నందున వర్షాలు పడితే పంట ఏమవుతుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు జోక్యం చేసుకొని హమాలీలను పెంచి మరియు లారీలను వెనువెంటనే ఖాళీ చేయించి వెంటనే కళ్ళాల్లో ఉన్న ధాన్యాన్ని సేకరించవలసిందిగా రైతులు డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ బాలమణి, బి ఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కక్కెర రాజేశ్వరరావు మరియు బి ఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఇస్రోజీవాడి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న విద్యుత్ లైన్లు





**నేలకు అతి దగ్గరగా వేలాడుతున్న తీగలతో ప్రాణభయం**
**పొలాల్లో పని చేయాలంటే భయం..**
**పశువులను మేపాలంటే వణుకు...**
**ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందించని విద్యుత్ శాఖ అధికారులు**
**ప్రమాదం జరుగక ముందే చర్యలు తీసుకోవాలని రైతుల వేడిక**



**కామారెడ్డి రూరల్ మే 23 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో వ్యవసాయ పొలాల మధ్యుగా వెళ్లే విద్యుత్ లైన్లు ప్రస్తుతం గ్రామ రైతులకు, కూలీలకు, పశువులకు ప్రాణహానిగా మారాయి. పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు సాధారణ ఎత్తులో కాకుండా కేవలం నాలుగు నుంచి ఐదు అడుగుల ఎత్తులోనే వేలాడుతూ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రైతులు ప్రతిరోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు వ్యవసాయ భూముల మీదుగా వెళ్లే విద్యుత్ తీగలు కాలక్రమేణా కిందికి వంగిపోవడంతో ప్రస్తుతం అవి మనుషుల ఎత్తుకు సమీపంగా మారాయని రైతులు చెబుతున్నారు. వ్యవసాయ పనుల కోసం పొలాల్లో తిరిగే రైతులు, కూలీలు మాత్రమే కాకుండా పశువులను మేపడానికి వెళ్లే గ్రామస్థులు కూడా తీవ్ర భయాందోళనల మధ్య జీవనం సాగిస్తున్నారు. ముఖ్యంగా గేదెలు, ఎద్దులు, మేకలు వంటి పశువులు విద్యుత్ తీగలకు దగ్గరగా వెళ్లే పరిస్థితి ఏర్పడటంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన గ్రామమంతా నెలకొంది.

రైతుల వివరాల ప్రకారం ఇటీవల ఓ పెద్ద ప్రమాదం త్రుటిలో తప్పింది. గ్రామానికి చెందిన ఓ రైతు తన గేదెలను పొలంలో మేపుతుండగా ఒక గేదె నేలకు అతి దగ్గరగా వేలాడుతున్న విద్యుత్ తీగల కిందికి వెళ్లింది. అదే సమయంలో అక్కడే ఉన్న ఓ యువకుడు గమనించి వెంటనే గేదెను పక్కకు తోసి కాపాడడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామ ప్రజలు తెలిపారు. క్షణాల ఆలస్యం జరిగి ఉంటే గేదె విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోయేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన తర్వాత గ్రామ ప్రజల్లో మరింత భయం పెరిగింది. గ్రామ రైతులు చెబుతున్న వివరాల ప్రకారం, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ సమస్య మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. వర్షాలు పడే సమయంలో తీగలు మరింత కిందికి వంగే ప్రమాదం ఉందని, తడి నేల కారణంగా విద్యుత్ ప్రసరణ పెరిగి మనుషులు, పశువులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు అధికమని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు. పొలాల్లో పని చేస్తున్న సమయంలో చిన్న పొరపాటు జరిగినా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇస్రోజీవాడి గ్రామ రైతులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఈ సమస్యపై ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. అధికారులు గ్రామానికి వచ్చి పరిస్థితిని పరిశీలించినా, తీగలను సరిచేయడం లేదా స్తంభాలను బలపరచడం వంటి పనులు మాత్రం చేపట్టడం లేదని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. "ప్రమాదం జరిగాక స్పందించడం కాదు, ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలి" అని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు ఎక్కువ సమయం పొలాల్లో గడుపుతున్నారు. ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు, గడ్డి మోసే వాహనాలు తీసుకెళ్లేటప్పుడు కూడా ఈ విద్యుత్ తీగలు తీవ్ర ఇబ్బందిగా మారుతున్నాయని రైతులు చెబుతున్నారు. ఎత్తైన వ్యవసాయ యంత్రాలు తీగలకు తగిలే ప్రమాదం ఉండటంతో ప్రతిసారీ భయంతోనే పనులు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ, "మేము పొలాలకు వెళ్లాలంటే భయపడుతున్నాం. గేదెలను మేపడానికి తీసుకెళ్లినా గుండెల్లో వణుకు పుడుతోంది. చిన్న పిల్లలు పొలాల దగ్గరికి వెళ్లినా ఆందోళనగా ఉంటుంది. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ఎలాంటి స్పందన లేదు. ఒకవేళ పెద్ద ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామ పెద్దలు కూడా విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. గ్రామంలో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశముందని, కనీసం ఇప్పుడు అయినా అధికారులు స్పందించి విద్యుత్ లైన్లను మరమ్మతు చేయాలని కోరుతున్నారు. గ్రామ ప్రజలు, రైతులు ప్రభుత్వాన్ని మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను వేడుకుంటూ ఇస్రోజీవాడి గ్రామంలోని నేలకు అతి దగ్గరగా వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి సరైన ఎత్తుకు ఎత్తాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని, పాడైన తీగలను మార్చాలని, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గ్రామ ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులు, కూలీలు, గ్రామ ప్రజలు, పశువుల ప్రాణాలను కాపాడాలని ఇస్రోజీవాడి గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న ఈ పరిస్థితి చూసి ప్రజలు తీవ్ర భయాందోళనలతో జీవనం సాగిస్తున్నారు. ప్రమాదం జరిగే ముందే సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఇస్రోజీవాడి గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల తనిఖీ

నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి :
ఏఈ రాము
పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం
: సర్పంచ్ యాదగిరి గౌడ్



కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణాలను ఏఈ రాము తనిఖీ చేసి పనుల నాణ్యత, నిర్మాణ పురోగతి, ప్రభుత్వ మార్గదర్శకాల అమలును పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రతి ఇంటి నిర్మాణం సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. గ్రామంలోని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రతి లబ్ధిదారునికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాలకు భద్రమైన గృహ వసతి కలుగుతోందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, యువకులు మరియు సంబంధిత శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 23** బీబీపేట మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన రాజెల్లిపేట లక్ష్మి అనారోగ్యంతో మరణించడంతో అట్టి నిరుపేద కుటుంబం రోడ్డున పడుతదేమో అని తెలుసుకున్న నిస్వార్థ సేవకుడు సిరిగద స్వామి తన వంతు సహాయంగా 5000 రూపాయల ఆర్థిక సాయం వారి కుటుంబానికి అంద చేయడం జరిగింది. ఇట్టి క్రమంలో గ్రామ సర్పంచ్ రామగళ్ళ నాగరాజు వార్డు సభ్యులు జెర్రిపోతుల నవీన్ అలంగళ్ల వెంకటేష్ మరియు రాజల్లిపేట నర్సింలు దశరథం తదితరులు పాల్గొన్నారు.

# మద్నూర్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం.. తల్లి, కొడుకు దుర్మరణం!




**బిచ్కుంద (ప్రజాజ్యోతి ) 23 మే** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం 161 జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తల్లి, కొడుకు అక్కడికక్కడే మృతి చెందారు. సమీప బంధువు మృతి చెందడం తో కర్మకాండ కు తిరిగి ఇంటికి పయనమైన తల్లి, కొడుకులను మృత్యువు కబళించి అనంత లోకాలకు తీసుకెళ్లిన ఘటన మద్నూర్ మండలం 161 జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పక్క ప్రాంతమైన మహారాష్ట్ర దేగ్లూర్ తాలూకా షాపూర్ గ్రామానికి చెందిన తల్లి గండ్ల వార్ శేష బాయి (65) కొడుకు గండ్ల వార్ పండరి లు మద్నూర్ మండలం. మేనుర్ గ్రామంలో సమీప బంధువు కర్మకాండ కు వచ్చి ద్విచక్ర వాహనం పై తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా మద్నూర్ సమీపంలోని 161 జాతీయ రహదారి ప్రమాదవశాత్తు సర్వీస్ రోడ్డు డి వైడర్ ను ఢీకొనడంతో తల్లి శేష బాయి అక్కడికక్కడే మృతి చెందగా కొడుకు పండరిని చికిత్స కోసం దెగులూర్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ ఘటన పై స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసుల ప్రాథమిక నిర్ధారణ లో వెల్లడైనట్లు మద్నూర్ ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు.మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ధన్నూర్ గ్రామానికి బస్సు సౌకర్యం



**బిచ్కుంద ( ప్రజాజ్యోతి )** 23 మే మద్నూర్ మండలంలోని ధన్నూర్ గ్రామానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చొరవతో బస్సు సౌకర్యం కల్పించారు.

మద్నూర్ మండలంలోని ధన్నూర్ గ్రామానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చొరవతో బస్సు సౌకర్యం కల్పించారు. శనివారం బాన్సువాడ డిపో ఆధ్వర్యంలో బిచ్కుంద మర్కెల్ రూట్లో ధన్నూర్ మీదుగా నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ గ్రామానికి ఎమ్మెల్యే చొరవతో బస్సు సర్వీస్ ప్రారంభం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బస్సుకు పూలదండలు వేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ బస్సు బిచ్కుంద నుంచి మర్కెల్కు ఉదయం 9:45 గంటలకు, మర్కెల్ నుంచి బిచ్కుందకు సాయంత్రం 5:00 గంటలకు ధన్నూర్ మీదుగా నడవనుంది. దీంతో విద్యార్థులు, వ్యాపారులు, కూలీలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ఈ కార్యక్రమంలో ధన్నూర్ గ్రామ సర్పంచ్ జైశ్రీ దేవిదాస్ పటేల్, ఉప సర్పంచ్ కవిత విఠ్ఠలావు, మాజీ ఎంపీటీసీ యాదవరావు పటేల్, వార్డు సభ్యులు గోవింద్, రమామాడు, పాండురంగ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం



**రుద్రూర్, మే 23 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో రైడ్స్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతిల ముగింపు కార్యక్రమంలో భాగంగా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా చక్కగా చదివి ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కట్ట శ్రీనివాస్,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రైడ్స్ అధ్యక్షులు కరోల్ల కృష్ణ ప్రసాద్,కార్యదర్శి పార్వతి శేఖర్, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### ప్రెగాబాలిన్ దుర్వినియోగంపై ఆందోళన..
### అమ్మకాలపై ఆరోగ్యశాఖ కఠిన ఆంక్షలు




**న్యూఢిల్లీ:** నరాల సంబంధిత వ్యాధులు, నొప్పులతో బాధపడేవారు.. పెగ్రాబాలిన్ మందును ఎక్కువగా వాడుతుంటారు. అయితే ఆ డ్రగ్‌ను దుర్వినియోగం చేస్తున్నట్లు ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. పాపులర్ పెయిన్‌కిల్లర్ ప్రెగాబాలిన్‌ను షెడ్యూల్ హెచ్1 కేటగిరీలో చేర్చింది. ఈ హెడ్యూల్‌లో ఉన్న మందులు కొనాలంటే, కచ్చితంగా ప్రిస్క్రిప్షన్ కావాల్సిందే. ఫార్మసిస్టులు ఆ డ్రగ్‌కు చెందిన డాక్టరు చిట్టిని ఒకటి దగ్గర పెట్టుకోవాలని, ఆ తర్వాత ఆ డ్రగ్ వాడకం గురించి మూడేళ్ల వరకు పేషెంట్ వివరాలను సేకరించాలని కేంద్రం తన నోటిఫికేషన్‌లో తెలిపింది. ప్రెగాబాలిన్ ట్యాబ్లెట్ వినియోగంపై పలు రాష్ట్రాలు ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఆ డ్రగ్‌ను యువత దుర్వినియోగం చేస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రెగాబాలిన్ అమ్మకాలపై కఠిన ఆంక్షలు పెట్టడం అంటే బాధ్యతను పెంచడమే అని ప్రభుత్వం తెలిపింది. అక్రమ మార్గంలో ఆ మందును వినియోగించడాన్ని నియంత్రిస్తున్నట్లు చెప్పింది. డ్రగ్ దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను అడ్డుకునేందుకు కఠిన ఆంక్షలు పెట్టాల్సి వస్తుందని ఆరోగ్య శాఖ పేర్కొన్నది. దీర్ఘకాలిక నొప్పులు, న్యూరోపథి, ఫిబ్రోమల్జియాతో పాటు నరాల సంబంధిత వ్యాధుల చికిత్స కోసం ప్రెగాబాలిన్ మందును డాక్టర్లు సూచిస్తారు. అయితే ఆ డ్రగ్ మార్కెట్లో చాలా పాపులర్. కానీ కొందరు దీన్ని తప్పుగా వాడుతున్నారు. దేశవ్యాప్తంగా అక్రమ రీతిలో ప్రెగాబాలిన్ అమ్మకాలు జరుగుతున్నట్లు గుర్తించామని ఆరోగ్య శాఖ తెలిపింది. ఉత్పత్తిదారులు ఆ డ్రగ్‌పై షెడ్యూల్ హెచ్1 వార్నింగ్ అని రాయాలని పేర్కొన్నది. ప్రస్తుతం షెడ్యూల్ హెచ్‌లో ప్రెగాబాలిన్ డ్రగ్ ఉన్నది. ప్రిస్క్రిప్షన్ ఉంటేనే ఆ మందును ఫార్మసిస్టులు అమ్మాలని హెచ్ కేటగిరీ వెల్లడిస్తుంది. హెచ్1 కేటగిరీల స్ట్రాంగ్ యాంటీబయోటిక్స్, యాంటీ టీబీ డ్రగ్స్, హాబిట ఫార్మింగ్ మెడిసిన్స్ ఉంటాయి. యువత ఎక్కువగా ప్రెగాబాలిన్ మందును దుర్వినియోగం చేస్తున్నట్లు 2022లో పశ్చిమ పంజాబ్‌లో చేపట్టిన అధ్యయనం ద్వారా వెల్లడించారు.

### హోండా తొలి ఎలక్ట్రిక్ కారు: లాంచ్ ఎప్పుడంటే?



జపాన్ ఆటోమొబైల్ దిగ్గజం హోండా కార్స్ ఇండియా భారత మార్కెట్‌లో విస్తరణకు భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. పాపులర్ సెడాన్ మోడల్ సిటీలో 'న్యూ సిటీ హైబ్రిడ్'ను విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ.11.99 లక్షలు. ఇదే సమయంలో కంపెనీ.. ప్రీమియం ఎస్‌యూవీ 'జెడ్ఆర్--వీ'ను భారత మార్కెట్‌కు పరిచయం చేసింది. ఈ సందర్భంగా హెచ్‌సీఐఎల్ ప్రెసిడెంట్, సీఈవో టకాషీ నకజిమా మాట్లాడుతూ, ఈ రెండు మోడళ్లతో కలిపి 2026--27 లో మొత్తం ఆరు వ్యూహాత్మక మోడళ్లను విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కొత్త లాంచ్‌లు భారత మార్కెట్లో హోండా బ్రాండ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, కంపెనీ అమ్మకాలలో రెండంకెల వృద్ధి సాధించడంలో దోహదపడతాయని ధీమా వ్యక్తం చేశారు. భారత్‌లో తొలి పూర్తి ఎలక్ట్రిక్ వాహనాన్ని 2026--27 ద్వితీయార్థంలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. 2030 నాటికి ఈవీలు, కాంపాక్ట్ ఎస్‌యూవీలు సహా పదికి పైగా కొత్త మోడళ్లను భారత్‌లో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.

# బిట్‌కాయిన్ షాక్!

## ఐ75,000 కిందకు పడిపోయిన క్రిప్టో కింగ్

క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో అత్యంత కీలకమైన మైలురాయిగా భావించే ఐ75,000 సైకలాజికల్ సపోర్ట్ స్థాయిని బిట్‌కాయిన్ ఇవాళ బ్రేక్ చేసింది. అంతర్జాతీయ క్రిప్టో మార్కెట్ మానిటరింగ్ సంస్థ బిట్‌కాయిన్ ట్రేడింగ్ వ్యూ (ఞతీఖఅఅఅస్త్రఎఱవష) లైవ్ చార్ట్ ఆధారాల ప్రకారం.. బిట్‌కాయిన్ ప్రస్తుతం ఐ74,678 వద్ద ట్రేడవుతోంది. ఇటీవలి కాలంలో సాధించిన గరిష్ఠ స్థాయిల నుంచి ఇది ఒక గమనించదగ్గ పతనంగా నిపుణులు విశ్లేషిస్తున్నారు.




**స్థిరత్వం నుంచి ఒక్కసారిగా క్రాష్!**
గత రెండు రోజులుగా బిట్‌కాయిన్ ఐ77,000 నుంచి ఐ78,000 రేంజ్‌లో గట్టి పట్టు సాధించడానికి ప్రయత్నించింది. మార్కెట్లో కొనుగోళ్ల మద్దతు గట్టిగానే కనిపించింది. అయితే, ఇవాళ (మే 23) భారీ పతనం చవిచూసింది. ఈ మధ్యాహ్నం తర్వాత మార్కెట్ సెంటిమెంట్ ఒక్కసారిగా మారిపోయింది. ఐ76,500 స్థాయిల వద్ద ఉన్న సపోర్ట్‌ను బ్రేక్ చేస్తూ ధర నేరుగా ఐ74,250 వరకు పడిపోయింది. ప్రస్తుతం అక్కడ నుంచి స్వల్పంగా కోలుకుని ఐ74,678 వద్ద కొనసాగుతోంది.

**పతనానికి తక్షణ కారణాలు**
గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి మధ్య బిట్‌కాయిన్ ఒడుదొడుకులను ఎదుర్కొంటోంది. ఈ తాజా పతనానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు. పెద్ద పెద్ద సంస్థలు, ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల వ్యూహాలను మార్చుకోవడం. ఇటీవలి కాలంలో బిట్‌కాయిన్ దిగువ స్థాయిల నుంచి భారీగా పుంజుకోవడంతో, ట్రేడర్లు ఈ స్థాయిలో లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వంటి కారణాలను చెప్పుకొస్తున్నారు.

**ఆల్ట్‌కాయిన్స్‌పై తీవ్ర ప్రభావం**
సాధారణంగా బిట్‌కాయిన్ పతనమైతే దాని ప్రభావం మొత్తం క్రిప్టో మార్కెట్‌పై పడుతుంది. లైవ్ వాచ్‌లిస్ట్ డేటా ప్రకారం.. బిట్‌కాయిన్ పతనం కారణంగా ఇథీరియం (జుు౹) మైనస్ రేంజ్‌లోకి వెళ్లగా, మిగిలిన ప్రధాన ఆల్ట్‌కాయిన్స్ కూడా తీవ్ర విక్రయాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల గ్లోబల్ క్రిప్టో మార్కెట్ క్యాపిటలైజేషన్ కూడా కొంత మేర కుంచించుకుపోయింది. ప్రస్తుత మార్కెట్ సెంటిమెంట్ కాస్త ప్రతికూలంగా ఉన్నప్పటికీ, సుదీర్ఘ కాలంలో 'డిజిటల్ అసెట్'గా బిట్‌కాయిన్‌కు ఉన్న క్రేజ్ అలాగే ఉంటుందని దీర్ఘకాలిక హోల్డర్లు భావిస్తున్నారు. అయితే, స్వల్పకాలిక ట్రేడర్లు (ౡ్రశీ౯-వతీవ ఞఖౌవతీం) మార్కెట్ స్థిరీకరణ కోసం వేచి చూడాలని, ఇటువంటి సమయంలో ఎలాంటి భావోద్వేగ లేదా తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, రిస్క్ మేనేజ్‌మెంట్‌ను (౯శీజూ ౨శీ౦) కఠినంగా పాటించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఆర్‌బీఐ నుంచి రికార్డు స్థాయిలో డివిడెండ్ బదిలీ!

దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. 2026 ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో రూ.2.87 లక్షల కోట్ల మిగులు నిధులను (డివిడెండ్) బదిలీ చేసేందుకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం ఆమోదం తెలిపింది. ఈ భారీ బదిలీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణకు అండగా నిలవనుంది. గత ఏడాది బదిలీ చేసిన రూ.2.68 లక్షల కోట్ల కంటే ఇది ఎక్కువైనప్పటికీ మార్కెట్ నిపుణుల అంచనాల కంటే స్వల్పంగా తక్కువ కావడం గమనార్హం. అదే సమయంలో, పెరిగిపోతున్న ప్రపంచ ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా తన కంటింజెంట్ రిస్క్ బఫర్ (భవిష్యత్తులో వచ్చే ఊహించని ఆర్థిక నష్టాలు, మార్కెట్ ఒడిదుడుకులు లేదా ప్రపంచ ఆర్థిక సంక్షోభాలను తట్టుకోవడానికి ఆర్‌బీఐ పక్కన పెట్టే అత్యవసర నిధి) కూడా ఆర్‌బీఐ గణనీయంగా పెంచింది.




**ఆర్థిక ఒత్తిళ్ల నడుమ వెసులుబాటు**
ప్రస్తుతం అంతర్జాతీయంగా ముడి చమురు ధరల అస్థిరత, సబ్సిడీల భారం, మందగిస్తున్న ఆర్థిక వృద్ధి రేటు వంటి సవాళ్లను కేంద్రం ఎదుర్కొంటోంది. ఇలాంటి తరుణంలో ఆర్‌బీఐ నుంచి అందిన ఈ రికార్డు డివిడెండ్ ప్రభుత్వ ఖజానాకు గట్టి ఉపశమనాన్ని ఇస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు (ముఖ్యంగా ఇరాన్‌పై అమెరికా యుద్ధం) కమ్ముకుంటున్న వేళ ద్రవ్యలోటును అదుపులో ఉంచడానికి ఈ నిధులు ఎంతవరకు సరిపోతాయనే అంశంపై ఆర్థికవేత్తల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## స్పోర్ట్స్

## వన్డేలు, టీ20ల్లోనూ 'గులాబీ బంతి'..
# డ్రింక్స్ బ్రేక్‌లో హెడ్‌కోచ్‌కు అనుమతి..!






మారుతున్న పరిస్థితులకు తగ్గట్టు అంతర్జాతీయ క్రికెట్‌లో సమూల మార్పులకు ఐసీసీ శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నీల్లో మహిళా క్రికెటర్లకు పురుషుల తో సమానంగా నగదు బహుమతిని అమలు చేస్తున్న ఐసీసీ ఈసారి బంతిపై దృష్టి సారించనుంది. ప్రస్తుతం టెస్టులకే పరిమితమైన పింక్ బాల్‌ను ఇక నుంచి వన్డే, టీ20ల్లోనూ ప్రవేశపెట్టేందుకు అత్యున్నత క్రికెట్ మండలి పావులు కదుపుతోంది. అన్నీ కుదరితే అహ్మదాబాద్‌లో జరగనున్న ఐసీసీ సమావేశంలో నిర్ణయం వెలువడే అవకాశముంది. పొట్టి క్రికెట్‌కు రోజురోజుకు ఆదరణ పెరుగుతున్న ఈ రోజుల్లో టెస్టులు, వన్డేలను మరింత ఆసక్తిగా మార్చేందుకు ఐసీసీ ప్రయత్నిస్తోంది. ఇదివరకే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌కు జీవం పోసిన ఐసీసీ ఈసారిడ్రింక్స్ బ్రేకులోనూ హెడ్‌కోచ్‌ను అనుమతించాలనే ఉద్దేశంతో ఉంది. అలానే వన్డే, టీ20ల్లోనూ గులాబీ బంతికి ఓకే చెప్పడం, పొట్టి క్రికెట్‌లో ఇన్నింగ్స్ విరామం సమయాన్ని కుదించడం, ఆన్‌ఫీల్డ్ అంపైర్లకు హ్యాక్ ఐ డేటాను పరిశీలించే అవకాశమి వ్వడం వంటి వాటిపై ఐసీసీ దృష్టి సారిస్తోంది. బౌలర్లు బా అహ్మదాబాద్ వేదికగా మే 30న జై షా నేతృత్వంలోని ఐసీసీ ప్రతినిధుల సమావేశంలో వీటిపై తీర్మానాలు చేసి.. ఆమోద ముద్ర వేసే అవకాశముంది.

**పరిస్థితులను బట్టి**
టెస్టు క్రికెట్ ఆరంభం నుంచి ఎర్ర బంతినే ఉపయోగించేవారు. కానీ, ఈమధ్య గులాబీ బంతి టెస్టు మ్యాచులు చూశాం. ఐదు లేదా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ప్రత్యేక ఆకర్షణగా డే నైట్‌లో పింక్ బాల్ టెస్టు ఆడిస్తున్నారు. వన్డేలు, టీ20ల్లో ఎప్పటి నుంచో తెల్ల బంతినే వాడుతున్నారు. ఇకపై పరిస్థితులను బట్టి వన్డే, టీ20ల్లోనూ పింక్ బాల్ మ్యాచ్‌లకు ఐసీసీ అనుమతించనుంది. ఇరుజట్లు అంగీకరిస్తే డే నైట్ మ్యాచుల్లో గులాబీ బంతిని వాడేందుకు అనుకూలంగా నిబంధనలను మార్చనుంది.

**ఇన్నింగ్స్ బ్రేక్ కుదింపు..**
టీ20ల్లో ఇన్నింగ్స్ బ్రేక్‌ను కుదించడంపై ఐసీసీ సభ్యులు ఆలోచిస్తున్నారు. ప్రస్తుతం తొలుత ఆడిన జట్టు ఇన్నింగ్స్ ముగిశాక 20 నిమిషాలకు రెండో జట్టు ఇన్నింగ్స్ మొదలవుతుంది. ఈ సమయాన్ని 15 నిమిషాలకు మార్చాలని ఐసీసీ బృందం భావిస్తోంది. ఇన్నింగ్స్ ముగిశాక ఆటగాళ్లు కలిసి.. చర్చించుకునేందుకు ఐదు నిమిషాలు పడుతుంది. మరో పది నిమిషాల తర్వాత వారు మైదానంలోకి దిగేలా నిబంధనలు మార్చాలని ఐసీసీ ప్రతినిధులు అనుకుంటున్నారు.

**డ్రింక్స్ బ్రేక్‌లో..**
ప్రస్తుతం టీ20ల్లో మాత్రమే డ్రింక్స్ బ్రేకులో హెడ్‌కోచ్‌లను మైదానంలోకి అనుమతిస్తున్నారు. వన్డేలు, టెస్టుల్లో మాత్రం స్క్వాడ్‌లోని ఆటగాళ్లకు మాత్రమే డ్రింక్స్‌ను గ్రౌండ్‌లోకి తీసుకువస్తుంటారు. కానీ, ఇకపై ఈ రెండు ఫార్మాట్లలోనూ ఇన్నింగ్స్ మధ్యలో కోచ్‌లను మైదానంలోకి అనుమతివ్వాలని ఐసీసీ భావిస్తోంది. అయితే.. డ్రింక్స్ తెచ్చే ఆటగాళ్లు క్రికెట్ జెర్సీ వేసుకోవాలి. ఇప్పుడు కోచ్‌లకు కూడా అదే నియమం వరిస్తుందా? అనేది తెలియాల్సి ఉంది. అలానే.. ఆన్‌ఫీల్డ్ అంపైర్లకు హ్యాక్ ఐ డేటాను పరిశీలించే అవకాశమివ్వాలని ఐసీసీ అనకుంటోంది. తద్వారా మైదానంలో బౌలర్లు ఎలాంటి అనైతికమైన పనులకు పాల్పడకుండా చూడాలని భావిస్తోంది.

## కోహ్లికి ఎదురుపడితే ఈసారి దబిడిదిబిడే!



ఐపీఎల్ 2026 సీజన్‌లో శుక్రవారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ 55 పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే మ్యాచ్ విజయం కన్నా విరాట్ కోహ్లి, ట్రావిస్ హెడ్ మధ్య చోటు చేసుకున్న వాగ్వాదం మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచింది. ఆర్సీబీ ఇన్నింగ్స్ సమయంలోనే ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. మ్యాచ్ ముగిసిన తర్వాత హెడ్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి కోహ్లి నిరాకరించడంతో వివాదం మరో మలుపుకు తిరిగింది. వివాదం జరిగి ఒకరోజు కావొస్తున్నా ఇంకా ఆ వేడి తగ్గలేదనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఒక ఆసక్తికర పరిణామం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. అదేంటంటే.. ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరిన ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్‌లు క్వాలిఫయర్‌లో ఎదురుపడే అవకాశం లేదు. కానీ క్వాలిఫయర్-1 పోరులో ఆర్సీబీ ఓడి, ఎలిమినేటర్ పోరులో ఎస్ఆర్‌హెచ్ గెలిస్తే మాత్రం.. క్వాలిఫయర్-2 పోరులో ఈ రెండు జట్లు మళ్లీ తలపడనున్నాయి. అలా కాకుండా క్వాలిఫయర్-1లో ఆర్సీబీ గెలిచి.. మరోవైపు ఎలిమినేటర్‌తో పాటు క్వాలిఫయర్-2లోనూ ఎస్ఆర్‌హెచ్ గెలిచి ఫైనల్ చేరితే మాత్రం, తుది పోరులో ఆర్సీబీతో అమీతుమీ తేల్చుకోనుంది. ఏది ఏమైనప్పటికీ కోహ్లి మాత్రం ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నాడు. మరోమారు ఎస్ఆర్‌హెచ్‌తో ఆర్సీబీ మ్యాచ్ ఆడితే మాత్రం హెడ్‌కు దబిడిదిబిడి అయ్యేలాగే పరిస్థితులు ఉన్నట్లు అభిమానులు పేర్కొంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

**అసలేం జరిగిందంటే..**
ఆర్సీబీ ఇన్నింగ్స్ సమయంలో కోహ్లి స్లోగా ఆడడంతో హెడ్ ఏకాస్త బౌండరీలు కొట్టులి అంటూ కాస్త వెటకారంగా పేర్కొన్నాడు. దీంతో కోహ్లికి చిర్రెత్తుకొచ్చి 'నువ్వు బౌలింగ్ చెయ్యి.. బౌండరీలు కొడుతా. అయినా నువ్వు ఎప్పుడు ఇంపాక్ట్ ప్లేయర్‌గానే వస్తున్నావు. ఒక్కసారి బౌలింగ్ కూడా రాలేదు' అని పేర్కొన్నాడు. కానీ హెడ్ మాత్రం కోహ్లి వ్యాఖ్యలను పట్టించుకోకుండా సరదాగా నవ్వేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత హెడ్‌కు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి నిరాకరించడంతో కోహ్లి దీనిని సీరియస్‌గా తీసుకున్నాడని స్పష్టంగా తెలిసొచ్చింది.

# మృణాల్, పూజా హెగ్డేలతో వరుణ్ ధావన్ రొమాన్స్.. 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' ట్రైలర్ విడుదల




బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్, స్టార్ హీరోయిన్లు మృణాల్ ఠాకూర్, పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై'. ప్రముఖ సీనియర్ దర్శకుడు, వరుణ్ ధావన్ తండ్రి డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్ ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ చిత్ర ట్రైలర్ ఆసక్తికరమైన కోర్టు సీన్‌తో మొదలవుతుంది. వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ భార్యాభర్తలుగా నటిస్తుండగా, వరుణ్‌కు పిల్లలు కావాలని, కానీ మృణాల్ దానికి సిద్ధంగా లేకపోవడంతో వారు విడాకుల కోసం కోర్టు మెట్లెక్కుతారు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లిన వరుణ్ ధావన్, అక్కడ పూజా హెగ్డేను కలుసుకుని ప్రేమలో పడతాడు. అయితే ఊహించని విధంగా అటు మృణాల్ ఠాకూర్, ఇటు పూజా హెగ్డే ఇద్దరూ ఒకేసారి ప్రెగ్నెంట్ కావడంతో కథలో పెద్ద ట్విస్ట్ వస్తుంది. ఇలా ఇద్దరు మహిళల మధ్య ఇరుక్కుపోయిన వరుణ్ ధావన్, ఆ నిజం బయటపడకుండా మేనేజ్ చేస్తూ ఎలాంటి అబద్ధాలు ఆడాడు, ఎలాంటి గందరగోళ పరిస్థితులను ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథాంశం. ఇక ట్రైలర్‌తోనే మొత్తం కథను చెప్పేశాడు దర్శకుడు. వరుణ్, మృణాల్, పూజాలతో పాటు మనీష్ పాల్, చుంకీ పాండే, జిమ్మీ షెర్గిల్, మౌని రాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాత రమేష్ తౌరానీ నిర్మించిన ఈ చిత్రం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# 'విక్రమ్' సినిమాతో మొదలైన ప్రయాణం..

## 40 ఏళ్ల మైలురాయిని దాటిన 'కింగ్'!

తెలుగు సినీ దిగ్గజం అక్కినేని నాగార్జున సినీ ప్రస్థానానికి నేటితో సరిగ్గా నలభై ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదికగా భావోద్వేగభరితమైన పోస్ట్ షేర్ చేశారు. తన జీవితంలో మే 23వ తేదీ ఎప్పటికీ మర్చిపోలేని అత్యంత ప్రత్యేకమైన రోజు అని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా 40 ఏళ్ల క్రితం, అంటే 1986 మే 23న నాగార్జున హీరోగా పరిచయమైన తొలి చిత్రం 'విక్రమ్' విడుదలైంది. బాలీవుడ్ సూపర్ హిట్ 'హీరో' చిత్రానికి రీమేక్‌గా దర్శకుడు మధుసూధనరావు తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించి, నాగార్జునకు భారీగా అభిమానులను సంపాదించి పెట్టింది. నాటి నుంచి నేటి వరకు ప్రేక్షకులు, అభిమానులు చూపిస్తున్న అపారమైన ప్రేమాభిమానాలే తనను ఇండస్ట్రీలో ఇంతకాలం నడిపించాయని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం తొలి చిత్రమే కాకుండా, తన కుటుంబానికి ఎంతో ప్రతిష్టాత్మకమైన 'మనం' సినిమా కూడా ఇదే రోజున విడుదల కావడం విశేషమని నాగార్జున గుర్తుచేసుకున్నారు. తన తండ్రి, దివంగత నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు గారి చివరి చిత్రమైన 'మనం' 2014 మే 23న విడుదలైంది. ఒకే స్క్రీన్‌పై నాన్నతో కలిసి, అలాగే తన కుమారులు నాగచైతన్య, అఖిల్‌లతో కలిసి నటించే అరుదైన అదృష్టం ఈ సినిమాతోనే దక్కిందని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మే 23లను అభిమానుల మధ్య ఇలాగే ఘనంగా జరుపుకోవాలని ఆశిస్తున్నట్లు కింగ్ నాగార్జున ఆకాంక్షించారు. ఈ మైలురాయిని దాటిన నాగార్జున ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో నాగార్జున పలు విభిన్నమైన గెటప్పులలో కనిపించబోతున్నట్లు సమాచారం. గతంలో నాగార్జున కెరీర్‌లో ట్రెండ్ సెట్టర్స్‌గా నిలిచిన 'శివ', 'రక్షకుడు', మరియు 'కూలీ' చిత్రంలోని స్టైలిష్ సైమన్ వంటి పాత్రలను గుర్తుకు తెచ్చేలా ఈ 100వ సినిమా సరికొత్త హంగులతో ఉండబోతోందని దర్శకుడు ఇటీవల వెల్లడించారు. నాలుగు దశాబ్దాలుగా వెండితెరపై అలరిస్తూ, సరికొత్త ప్రయోగాలతో దూసుకుపోతున్న కింగ్ నాగార్జునకు సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



# మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్'గా వాసంతి జంట.. తట్టుకోలేకపోయిన నటరాజ్ మాస్టర్!

పక్కవారి జీవితంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని చాలా మందికి ఆశ.. అందులోనూ సెలబ్రిటీలు రియల్ లైఫ్‌లో ఎలా ఉంటారో చూడాలని చాలామంది తహతహలాడుతుంటారు. వారందరి కోసమే ఎప్పటికప్పుడు కొత్త కొత్త రియాలిటీ షోలు పుట్టుకొస్తున్నాయి. అలా ఎక్కువమందికి దగ్గరైన షో బిగ్‌బాస్. ఈసారి కొత్తగా 'మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్' అనే షో తీసుకొచ్చారు. ఇది మాటీవీతో పాటు హాట్‌స్టార్‌లోనూ ప్రసారమైంది.






**10 వారాల రియాలిటీ షో**

శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ షోలో అనిల్ రావిపూడి, రాధ, లయ జడ్జిలుగా వ్యవహరించారు. సీరియల్స్, బిగ్‌బాస్ ద్వారా ఫేమస్ అయిన సెలబ్రిటీలను కంటెస్టెంట్లుగా ఎంచుకున్నారు. అలా 10 సెలబ్రిటీ జంటలను 10 వారాలపాటు ఒక మాన్షన్‌లో ఉంచారు. వారే మహేశ్- సాండ్రా, జాను- భాను, వాసంతి కృష్ణన్- పవన్ కల్యాణ్, నటరాజ్ మాస్టర్- నీతూ, నూకరాజు- ఆసియా, సంధ్య- బ్రిట్టో, హరిత- హరీశ్, ప్రియాంక జైన్- శివకుమార్, అంజలి - పవన్, సోనియా- సిద్ధు.

**విజేతగా వాసంతి జోడీ**

మధ్యలో అభిమానిక- ఆమిర్ దంపతులు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చారు. ఈ జంటల మధ్య ప్రేమ, నమ్మకం, సహనాన్ని పరీక్షించారు. ఎన్నో గేమ్స్ ఆడించారు. వాటన్నింటినీ దాటుకుని అందరికంటే బలమైన జంటగా నిలిచారు వాసంతి కృష్ణన్- పవన్ కల్యాణ్. ఈ జోడీ మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్ ట్రోఫీ గెలవడంతో పాటు రూ.15 లక్షల ప్రైజ్‌మనీ అందుకుంది. రెండో స్థానంలో నూకరాజు, మూడో స్థానంలో మహేశ్, ఐదో స్థానంలో జాను దంపతులు నిలిచారు. మొదటి నుంచి గెలుపు నాదే అని ఫిక్సయిన నటరాజ్ మాస్టర్ నాలుగో స్థానానికి పరిమితమవడంతో హర్టయి ఫినాలే నుంచి వెళ్లిపోయాడు.

# బికినీ ఫొటోలపై 'డ్రాగన్' హీరోయిన్ ఆగ్రహం



కన్నడ హీరోయిన్ రుక్మిణి వసంత్ పేరు చెప్పగానే సంప్రదాయ పాత్రలే గుర్తొస్తాయి. అలాంటిది ఈమె స్విమ్మింగ్ పూల్‌లో బికినీ ధరించి ఫొటోషూట్ చేసిందని చెప్పి ఓ వీడియోతో పాటు కొన్ని ఫొటోలు వైరల్ అయ్యాయి. నిజంగానే రుక్మిణి ఇలా చేసిందా అని అంతా అనుకున్నారు. ఇప్పుడు సదరు బికినీ పిక్స్‌పై ?స్వయంగా రుక్మిణినే క్లారిటీ ఇచ్చింది. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. 'ఏఐ సాయంతో సృష్టించిన నా ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరల్ కావడం నేను, నా టీమ్ గుర్తించాం. అవన్నీ ఫేక్. ఏఐతో తయారు చేశారని క్లారిటీ ఇస్తున్నాను. ఇలాంటివి క్రియేట్ చేయడం నిజంగా బాధ్యతారాహిత్యమే. అలానే మా వ్యక్తిగత గోప్యతని ఉల్లంఘించడమే అవుతుంది. దీన్ని నేను తీవ్రంగా పరిగణిస్తున్నాను. ఫొటోలని సృష్టించిన వాళ్లతో పాటు, సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న వారిపై సైబర్ క్రైమ్ ద్వారా చర్యలు మొదలుపెట్టాం. ఇలాంటి వాటిని పోస్ట్ చేయడం, షేర్ చేయడం లాంటివి మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని రుక్మిణి చెప్పుకొచ్చింది. రీసెంట్ టైంలో ఇలా జరగడం మరీ ఎక్కువైపోయింది. గతంలో పలువురు ఫొటోగ్రాఫర్లు.. వెనక వైపు నుంచి, అసభ్యకర యాంగిల్స్‌లో ఫొటోలు తీస్తున్నారని రుక్మిణితో పాటు పలువురు కన్నడ హీరోయిన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడిలా జరిగింది. యాంకర్ అనసూయకి కూడా ఇలానే జరగడంతో కేసు పెట్టింది. రుక్మిణి సినిమాల విషయానికొస్తే.. కన్నడలో చేసిన 'సప్త సాగర ఎల్లో దాచే' రెండు భాగాలతో పాటు 'కాంతార' సీక్వెల్ ఈమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో 'డ్రాగన్'లో నటిస్తోంది. వచ్చే ఏడాది జూన్ 11న ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967